# పెద్దల సబ్బాతుబడి పాఠములు

# ద్వితియోపదేశకాండములోని నేటి కాలపు సత్యము

## నాల్గవ త్రిమాసం



అక్టోబరు, నవంబరు, డిశంబరు - 2021

గ్రంథకర్త :

క్లిఫర్డు గోల్డు స్టెయిన్

అనువాదం :

చింతా ప్రకాష్

# విషయ సూచిక

పేజీ నెం.


1. ద్వితియోపదేశకాండమునకు ఉపోద్ఘాతము ................ సెప్టెంబరు 25-అక్టోబరు 1 7

2. మోషే యొక్క చరిత్రకు సంబంధించిన పాఠము ..........అక్టోబరు2-8 15

3. నిత్య నిబంధన ..............................................................అక్టోబరు 9-15 23

4. నీ దేవుడైన యెహోవాను ప్రేమింపవలెను ................................అక్టోబరు 16-22 31

5. నీ పురములలో ఉన్న పరదేశి .......................................అక్టోబరు 23-29 39

6. ఇంత గొప్ప జనము ఎక్కడున్నది? ..............అక్టోబరు30-నవంబరు 5 48

7. ధర్మశాస్త్రము మరియు కృప .......................................నవంబరు 6-12 56

8. జీవమును కోరుకొనుడి ..............................................నవంబరు 13-19 65

9. వారి హృదయములు త్రిప్పుకొనిరి ............................నవంబరు 20-26 73

10. జ్ఞాపకము చేసికొనుము, మరువవద్దు ...........నవంబరు27-డిశంబరు3 82

11. తరువాత వచ్చిన రచనలలో ఉన్న ద్వితియోపదేశకాండము .............డిశంబరు 4-10 91

12. నూతన నిబంధనలో ద్వితియోపదేశకాండము.................డిశంబరు 11-17 101

13. మోషే యొక్క పునరుత్థానము ................................ డిశంబరు 18-24 110

## సంపాదక వర్గము

| | | |
|---|---|---|
| సంపాదకుడు | : | క్లిఫర్డు ఆర్.గోల్డు స్టెయిన్ |
| సహాయ సంపాదకుడు | : | సొరయ హుమయూని |
| సహ సంపాదకుడు | : | షారోన్ థామస్ క్రూస్ |
| ప్రచురణకర్త | : | లియో అలెగ్జాండర్ గ్రీవ్ |
| కళ మరియు కూర్పు | : | లార్స్ జెస్టినన్ |
| పసిఫిక్ ప్రెస్ కోఆర్డినేటర్ | : | ట్రిసి యావెగ్ |
| ఎలెన్ జి వైట్ ఎస్టేట్ | : | డ్వెయిన్ ఎస్ మాండ్ |

పెద్దల సబ్బాతుబడి బైబిలు అధ్యయన దర్శిని సెవెంతు-డె ఎడ్వెంటిస్టు జనరల్ కాన్ఫరెన్సు వారి ఆధ్వర్యమున తయారు చేయబడింది. ప్రపంచ వ్యాప్తంగా నున్న సబ్బాతుబడి మాన్యుస్క్రిప్ట్ ఇవాల్యుయేషన్ కమిటీ సభ్యులు కన్‌సల్టింగు సంపాదకులుగా వ్యవహరిస్తారు. అందువలన గ్రంథకర్త ఉద్దేశాలు, తలంపులు పూర్తిగా అధ్యయానికి రావు.

సులభంగా అవగాహన కొరకు సిద్ధపర్చబడిన ఈ పెద్దల సబ్బాతుబడి పాఠములు త్రీ ఏంజిల్స్ డెఫ్ మినిస్ట్రీస్, పోస్టుబాక్సు 1946, గ్రీన్‌బెల్ట్, ఎం.డి.20768 వారి సహకారముతో సిద్ధపర్చబడినవి.


సంపాదక కార్యాలయము

**12501 ఓల్డ్ కొలంబియా పైక్**

**సిల్వర్ స్ప్రింగ్, మేరీలాండు-2094**

వెబ్‌సైట్: http:./www.absg.adventist.org

సెవెంత్-డె ఎడ్వంటిస్టు తెలుగు సంఘాలకు వారి యాజమాన్యం తరఫున పంపిణీ నిమిత్తం ఈస్టు సెంట్రల్ ఇండియా యూనియన్ ఆఫ్ యస్.డి.ఎ. హైదరాబాద్, సబ్బాతుబడి శాఖ డైరెక్టర్ **పాస్టరు ఉదయ్ చంద్ర** గారి ద్వారా ముద్రించబడిన పెద్దల సబ్బాతుబడి పాఠాలు.

**ఫోన్ : 040-23200079, 23201832**

**డి.టి.పి, ముద్రణ :**

వంశీ గ్రాఫిక్స్ & ప్రింటర్స్, విజయవాడ.

# పరిశుద్ధ సబ్బాతుబడి కార్యక్రమము

**మొత్తము 90 నిమిషాల కార్యక్రమము ఉ॥ 9.30 నుండి 11 గం॥ల వరకు**

10 నిమిషాలు ప్రార్థన చేసి, 4 లేక 5 కీర్తనలు పాడించవలెను

| సమయము | కార్యక్రమము | సూచనలు | పాల్గొనే వారి పేరు |
|---|---|---|---|
| 2 నిమిషాలు | మౌన ప్రార్థన | | వేదిక మీద యున్నవారు |
| 3 నిమిషాలు | ఆహ్వానము | (ఆహ్వానించువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రారంభ కీర్తన | (నెంబరు, పాట పేరు) | .............................. |
| 2 నిమిషాలు | వేద పఠనము | (చదువు వారి పేరు) | .............................. |
| 2 నిమిషాలు | ప్రారంభ ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |
| 15 నిమిషాలు | సాక్ష్యం, నేచర్ టాక్ | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక కీర్తన | (పాడువారి పేరు) | .............................. |
| 10 నిమిషాలు | మిషన్ పొలపు వార్తలు | (చదువువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ప్రత్యేక పాట | (పాడువారి పేరు) | .............................. |
| 30 నిమిషాలు | సబ్బాతుబడి పాఠము | (చెప్పవారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | సబ్బాతుబడి కానుకలు, కీర్తన | | .............................. |
| 2 నిమిషాలు | కానుకల ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |
| 3 నిమిషాలు | ముగింపు కీర్తన, ప్రార్థన | (చేయువారి పేరు) | .............................. |

**సూచనలు :**

1. సభ్యులందరూ వారమంత సబ్బాతుబడి పాఠమును చదివి, అర్థము కాని విషయములను అడిగి తెలుసుకొనవలెను.
2. హాజరు తీసుకొని, ప్రార్థనతో ప్రారంభించి, క్లుప్తముగా అర్థగంటలో పాఠమును బోధించి, ప్రార్థనతో ముగించవలెను.
3. పై కార్యక్రమమును సబ్బాతుబడి నాయకులు నడిపించవలెను.
4. సబ్బాతుబడి కానుకలను సబ్బాతుబడి ట్రెజరర్ లెక్కించి, క్రింద వ్రాయవలెను.

| | | | |
|---|---|---|---|
| తేది : ------------- | మొదటి వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | రెండవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | మూడవ వారము | రూ॥ | ------------- |
| తేది : ------------- | నాల్గవ వారము | రూ॥ | ------------- |

ట్రెజరర్ ........................................................ పాస్టరు ..............................................

# ఉపోద్ఘాతం : ద్వితియోపదేశ కాండములో నేటి కాలమునకు అవసరమైన సత్యమున్నది.

**నిబంధన గ్రంథము : ద్వితియోపదేశ కాండము**

యూదా రాజైన యోషీయా యెరూషలేములో పరిపాలన చేయుచున్న కాలములో, (క్రీ.పూ.640–609) దేవాలయములో పనిచేయుచున్న వారిలో ఒకనికి ఒక పుస్తకము యొక్క నకలు కనిపించగా, ఆ పుస్తకమును తీసుకొనివచ్చి రాజైన యోషీయాకు చదివి వినిపించబడెను "రాజు ధర్మశాస్త్రము గల ఆ గ్రంథపు మాటలు వినినప్పుడు తన బట్టలు చింపుకొనెను" (2 రాజులు 22:11) ఎందువలన రాజు ఆవిధముగా చేసాడు? ఆ గ్రంథములో వ్రాయబడి ఉన్న విషయాలను అతడు మరియు తన ప్రజలు గైకొనుటలేదని ఆ పుస్తకములో వ్రాయబడిన విషయాలకు విధేయత చూపించుటలేదని అతను గ్రహించెను.

అంతట ఆ పుస్తకములో వ్రాయబడిన నియమాలనుబట్టి పుస్తకమును నిబంధన గ్రంథము లేక నిబంధన పుస్తకము అని పిలిచారు (2రాజులు 23:2) రాజైన యోషీయా ఒక గొప్ప సంస్కరణను (మంచి కొరకు మార్పు చేయుట) ఆరంభించాడు. ఆ సంస్కరణను గూర్చి 2రాజు 23లో చూడగలము.

మోషే వ్రాసిన 5 పుస్తకాలలో ఆఖరిదైన 5వ పుస్తకమే ద్వితియోపదేశకాండము. దీనిని ఇంగ్లీషులో "డ్యూటరానొమి" అని పిలుస్తారు. అయితే ఈ పదము లాటిన్ పదమైన "డ్యూటరానోమి" అనే పదము నుండి వచ్చినది. దాని అర్థము, రెండవ ధర్మశాస్త్రగ్రంథము లేక రెండవ ఆజ్ఞల గ్రంథము అని అర్థము.

ఇశ్రాయేలు జనాంగము ఐగుప్తును విడిచి పెట్టిన తరువాత, సీనాయి యొద్ద దేవునితో నిబంధన చేసుకొనిన తరువాత వెంటనే కానాను దేశములో ప్రవేశించకుండా 40 సం॥లు అరణ్యములో సంచరించారు. ఇశ్రాయేలీయులు చివరికి వాగ్ధాన భూమిలో ప్రవేశించే సమయము ఆసన్నమైనది. అప్పుడు మోషే వరుసగా కొన్ని విషయాలు వారితో మాట్లాడెను. ఆయన చేసిన ప్రసంగాల సారాంశము ఈ క్రింది విధముగా ఉన్నది. మోషే ఇశ్రాయేలీయులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరిపుడు వాగ్ధాన భూమిలో ప్రవేశించనైయున్నారు. దేవుడు మీ యెడల చేసిన కార్యాలలో దేనిని మరువకుము. ఇప్పుడు మిమ్ములను ఆయన ఏమి చేయమని కోరుచున్నాడో దానిని చేయుటకు మరచిపోవద్దు అనగా ఆయనను మీరు మీ పూర్ణ హృదయముతోనుమ మీ పూర్ణ ఆత్మతోను ప్రేమించవలెను. మరియు నిబంధన ప్రకారము ఇచ్చిన ఆజ్ఞలకు విధేయత చూపిస్తూ మీ ప్రేమను బయలుపర్చువలసియున్నారు.

తరువాత నిబంధనకున్న ప్రాముఖ్యతను గూర్చి నొక్కి చెప్పుతూ మోషే ప్రజలకు పదియాజ్ఞలను పునరుచ్చరించాడు లేక తిరిగి చెప్పాడు. వారి పితరులు మరియు తల్లిదండ్రులు నిబంధన చేసుకునేటప్పుడు ఏ ధర్మ విధులను పాటిస్తామని వాగ్దానము చేసారో అది మీరు నిర్వహించవలసిన నిబంధన బాధ్యతలకు చట్టపరమైన పునాదులవుతాయని మోషే వారికి కానాను దేశపు సరిహద్దుల యొద్ద గుర్తు చేసాడు.

ఆనాడు ఇశ్రాయేలు జనాంగము వాగ్దాన భూమి యొక్క సరిహద్దుల యొద్ద నిబంధన వాగ్దానము చేసారు. నేడు మనము కూడా మనకు వాగ్దానము చేయబడిన వాగ్దాన భూమి (పూర్వపు వాగ్దాన భూమి కన్నా విలువైనది మరియు మంచిదైనది) యొక్క సరిహద్దులో అదే పరిస్థితి కలిగియున్నామని గుర్తించుకోవాలి.

ఈ త్రిమాసము "ద్వితియోపదేశకాండములో నేటి కాలమునకు అవసరమైన సత్యమున్నది" అనే విషయము మీద అధ్యయనము చేయబోవుచున్నాము. దానిలో భాగముగా శాశ్వత కాలము నిలిచియుండు శాశ్వత నిబంధన, ధర్మశాస్త్రము మరియు కృప, దేవునిని, పొరుగు వారిని ప్రేమించడములో బయలుపర్చబడిన దేవుని యొక్క ప్రేమ ఏవిధముగా సిలువ మీద యేసు మరణించాడో, ఆయన పునరుత్థానము ఎంత శక్తివంతముగా వ్యక్తపర్చబడినదో చదువుకొనబోవుచున్నాము.

ఆనాడు అరణ్యములో ఉన్న సంఘమునకు మరియు నేడు మన సంఘమునకు సాంస్కృతికముగాను మరియు సామాజికపరముగాను రెండింటికి మధ్య ఉన్న విశాలమైన కాలము వలనను, ఎన్నో తేడాలున్నప్పటికి, ఎన్నో విషయాలలో వారికి మనకు ఉన్న సారూప్యములను బట్టి మానవులందరిని దేవుడు ఒకేరీతిలో చూస్తున్నాడని అర్థమగుచున్నది. ఉదాహరణకు, ఈ క్రింది మాటలు అన్ని తరముల వారికి వర్తిస్తాయి.

"నా దేవుడైన యెహోవా నాకాజ్ఞాపించినట్లు మీరు స్వాధీనపర్చుకొనబోవు దేశమున మీరాచరింపవలసిన కట్టడలను, విధులను మీకు నేర్పితిని. ఈ కట్టడలన్నింటిని మీరు గైకొని అనుసరింపవలెను. వాటిని గూర్చి విను జనముల దృష్టికి అదే మీకు జ్ఞానము. అదే మీకు వివేకము, వారు చూచి నిశ్చయముగా ఈ గొప్ప జనము జ్ఞానవివేకములు గల జనమని చెప్పుకొందురు (ద్వితి 4:5,6).

గమనించండి. ధర్మశాస్త్రము వాటంతట అదే జ్ఞానము, వివేకము కాదు గాని దేశముల యెదుట ఆ ఆజ్ఞలకు విధేయత చూపుట జ్ఞానమనబడును కాబట్టి ద్వితియోపదేశ కాండములో మనకు అనేక వర్తమానములున్నవి.

క్లిఫొర్డు ఆర్ గోల్డు స్టెయిన్ పెద్దల సబ్బాతుబడి బడి పాఠములకు సంపాదకుడుగా పనిచేయుచున్నాడు. ఈయన సాతానుకు బాప్తిస్మమిచ్చుట, పరిణామము మరియు క్రైస్తవ్యమును వంచన చేయుట వంటి పుస్తకాలకు రచయితగా కూడా ఉన్నాడు.

**1వ పాఠం** **సెప్టెంబరు 25-అక్టోబరు 1**

# ద్వితియోపదేశకాండమునకు ఉపోద్ఘాతము

**సబ్బాతు మధ్యాహ్నము** **సెప్టెంబరు 25**

**ఈ వారమునకు చదువ వలసిన వాక్యాలు : యెష. 14:12-14; 28:12-17; ఆది 3:1-7; 12:1-3; అపో.కా.7:20-36; నిర్గమ 19:4-8.**

**కంఠతవచనం : "దేవుడు ప్రేమా స్వరూపి. ప్రేమలేని వాడు దేవుని ఎరుగడు" (1యోహాను 4:8).**

ద్వితియోపదేశ కాండము ఏదో ఒక శూన్యములో నుండి వచ్చినది కాదు. జీవితములోని ప్రతి విషయము వలెనే ద్వితియోపదేశ కాండము కూడా ఒక పూర్వ పరాసందర్భము కలిగియున్నది. జీవితములోని ప్రతి విషయమువలె ఈ పుస్తకము యొక్క అర్థమేమిటి మరియు దీనియొక్క ఉద్దేశము ఏమిటి అని గ్రహించుటకు ఆ పూర్వపర సందర్భము ఒక ప్రధానమైన పాత్రను పోషించుచున్నది.

ఈ పుస్తకము వ్రాయబడుటకు ముందు ఎంతో చరిత్ర చోటు చేసుకుంది. ఆ చరిత్రే ఈ పుస్తకములో పొందుపరచబడిన సంగతులను గూర్చి మాత్రమే గాక ప్రపంచ పరిస్థితులను కూడా వివరించుచున్నది. ఒక కారు లేకుండా దాని ముందు భాగమున గాలి చొరబడకుండా ఉండే అద్దమును తుడుచుటకు ఉపయోగపడే వైపర్ అనే పరికరమును గూర్చి అర్థం చేసుకొనడం ఎంత కష్టమో అదే రీతిగా ద్వితియోపదేశకాండము ఏ సందర్భములో వ్రాయబడెనో అదే తెలియకుండా దాని యొక్క ప్రధానాంశమును గూర్చి అర్థము చేసుకొనుట అంతే కష్టమైన విషయము.

రష్యా దేశమునకు చెందిన రచయిత లియో టాల్ స్టాయ్ కేవలం మూడు రోజులలో 1500 పేజీలు కలిగిన పుస్తకమును వ్రాసి దానికి "యుద్దము మరియు శాంతి" అని పేరు పెట్టాడు. ఒక వ్యక్తి ఆ పుస్తకమును చదువుచున్న వేరే వ్యక్తిని చూచి "దేనిని గూర్చి ఆ పుస్తకము వ్రాయబడింది" అని అడిగాడు. వెంటనే ఆ పుస్తకాన్ని చదువుచున్న వ్యక్తి "ఇది రష్యా దేశమును"" గురించి అని చెప్పాడు. ఆ విధముగా ఈ వారము పాఠమును చదువుటకు ముందు మనము ద్వితియోపదేశ కాండమును అధ్యయనము చేయాలంటే అప్పటికే ఉన్న వేలాది సంవత్సరాల చరిత్రను ఒక వారం రోజులలో ముగించేసినట్లవుతుంది. అయితే "నేటి కాలమునకు అవసరమైన సత్యము"ను కలిగిన ఈ పుస్తకమును అర్థము చేసుకొనుటకు దానిలో ఉన్న ప్రధానాంశములపై మన అధ్యయనము పరిమితము చేసినట్లయితే ఈ త్రిమాసములో ఒక అవగాహనకు రావచ్చును.

– అక్టోబరు 2, సబ్బాతు దినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు సిద్ధపడుడి.

**ఆదివారం** **సెప్టెంబరు 26**

## ప్రేమింపబడుటకు ప్రేమించు

"దేవుడు ప్రేమాస్వరూపి" అని 1 యోహా 4:8 వివరిస్తుంది. ఈ మూడు మాటలు (గ్రీకు భాషలో నాలుగు మాటలు) చాలా సామాన్యమైనవిగా కనిపిస్తున్నను వాటి వెనుక ఉన్న భావము చాలా లోతైనది. గంభీరమైనది. కావున మనకది అర్థమయ్యి అవనట్లుంటుంది. ఆ మాటలు దేవుడు ప్రేమిస్తున్నాడు, లేక దేవుడు ప్రేమను ప్రదర్శించుచున్నాడు, లేక దేవుడు ప్రేమ యొక్క ఉనికిని గురించి సృష్టపరచుచున్నాడు అనే విషయాలేమీ చెప్పుట లేదు గాని దేవుడు ప్రేమా స్వరూపి అని మాత్రము చెప్పుచున్నవి. ప్రేమ అనునది దేవుని గుర్తించుటకు ఒక ముఖ్య లక్షణమైయున్నది. పతనమైన మానవులు కొన్ని కేజీల కండరములు మరియు రసాయన పదార్థములతో నిర్మితమైయుండుట వలన "దేవుడు ప్రేమాస్వరూపి" అనే యదార్థమైన విషయాన్ని పరిపూర్ణముగా గ్రహించుటకు మనకు సామర్థ్యములేదు.

అయితే దేవుడు ప్రేమాస్వరూపి అనునది ఒక శుభవార్తయని మనకున్న పరిస్థితులలో నిస్సందేహముగా అర్థము చేసుకొనగలము. ఒకవేళ దేవుడు ప్రేమా స్వరూపి అని చెప్పుటకు బదులు "దేవుడు ద్వేషించువాడు" లేక "దేవుడు శిక్ష వేయుటకు ఉద్దేశించినవాడు" లేక "దేవుడు అక్కర లేనివాడు" అని ఆయనను గూర్చి వివరించినట్లయితే అది మనకు ఆందోళన కలిగించే విషయముగా ఉండెడిది.

దేవుని రాజ్యమును మరియు ఆయన సృష్టిని సంరక్షించే విధానమును పరిశీలించినట్లయితే అందులో ఆయన ప్రేమ కనిపిస్తుంది. మరియు దేవుడు ప్రేమాస్వరూపి అనే సత్యమును అర్థము చేసుకొనుటకు అది మనకు సహాయపడుతుంది. ఆ ప్రేమ భూమ్యాకర్షణ శక్తికి మించి విశ్వమంతటను ప్రవేశించి వ్యాపించును. దేవుడు మనలను ప్రేమించుచున్నాడు. మనము కూడా తిరిగి ఆయనను ప్రేమించబద్ధులమైయున్నాము. (ద్వితి 6:5; మార్కు 12:30).

**ప్రేమలో దాగియున్న స్వేచ్ఛ మరియు హాని గూర్చి ఈ వాక్యాలేమి చెప్పుచున్నవి? (యెష 14:12–14; యెహె 28:12–17; ప్రక 12:7).**

యెహె 28:15లో దేవదూత లూసీఫరు గురించి వివరిస్తూ, అతనొక పరిపూర్ణుడుగా సృజించబడ్డాడు. అతనిలో పాపము కనబడే వరకు మంచిగా ఉన్నాడు. పాపము అతనిలో ప్రవేశించే విధంగా సృజింపబడలేదు. ప్రేమించే సామర్థ్యము గలవాని గానే సృష్టింపబడెను. లూసిఫర్‌కు నీతిసంబంధమైన స్వేచ్ఛ ఇవ్వబడెను. అతనికి అనుగ్రహించబడిన వాటికన్నా అధికముగా కావాలని కోరుకున్నాడు. ఆవిధముగా చివరికి పరలోకములో యుద్ధము జరుగుటకు పరిస్థితులను నడిపించాడు.

**ఒక చోట ఒక వ్యక్తి యంత్రముతో నడిచే కుక్కలను కొన్నాడు. అయితే అవి**

**నీవిచ్చే ఆజ్ఞలకు విధేయత చూపిస్తాయి. ఎక్కడా ఏ వస్తువును పాడు చేయవు. అయితే వాటితో (ఆ యంత్రపు కుక్కల్లో) ఎటువంటి బాంధవ్యమును అనుభవించగలరు? దేవుడు నిజముగా ఆయనను తిరిగి ప్రేమించే మనుష్యులు కావాలని ఎందుకు కోరుకున్నాడు?**

సోమవారం సెప్టెంబరు 27

## పతనము మరియు జలప్రళయము

ఐజక్ న్యూటన్ తల మీద ఒకసారి ఆపిల్ పండు పడుట వలన అతడు గురుత్వాకర్షణను (భూమ్యాకర్షణ శక్తిని) కనుగొన్నాడనే విషయాన్ని విద్యార్థులకు ఒక పాఠ్యాంశముగా బోధిస్తున్నారు. ఒక ఆపిల్ పండు అతని తలమీద పడినదా లేదా అనునది ఇక్కడ ప్రశ్న కాదు గాని, న్యూటన్‌కున్న అంతరదృష్టి (తెలివి, పరిజ్ఞానము) వలన ఆకర్షణ శక్తి ఉందని గ్రహించాడు. తరువాత అతడు చేసిన అధ్యయనములలో అదే ఆకర్షణ శక్తి చంద్రుడు భూమి మీద పడకుండా భూమి చుట్టూ ఒక నిర్ణీత కక్ష్యలో తిరుగుచున్నదనియు, భూమి మరొక కక్ష్యలో సూర్యుని చుట్టూ తిరుగుచున్నదనే విషయాలను అతడు తెలుసుకోగలిగాడు.

ఒక వెయ్యి సంవత్సరాలకు పూర్వము అనేక మంది ప్రజలు ఆకాశము, భూమి వేర్వేరు సూత్రముల పరిధిలో పనిచేస్తున్నాయని నమ్మేవారు, ఆవిధమైన నమ్మకము తప్పనియు, అవి ఒకే విధమైన ప్రకృతి ధర్మమునునుసరించి పనిచేస్తున్నట్లు న్యూటన్ నిరూపించాడు. న్యూటను ప్రకృతి ధర్మము మీద పరిశోధనలు నిర్వహించినను, అవే సూత్రాలు నైతిక ధర్మములకు వర్తిస్తాయని గుర్తించవలసియున్నాము. ఎందువలనంటే సహజసిద్ధమైన ప్రేమ ఇచ్చిన స్వేచ్ఛను బట్టి లూసిఫరు పరలోకములో పతనమైనట్లు భూమి మీద కూడా అదే సహజ సిద్దమైన ప్రేమ ఇచ్చిన స్వేచ్ఛను బట్టి మానవ జాతి పతనమైంది.

**ఆది 2:16,17 మరియు ఆది 3:1-7 చదువుడి. సహజసిద్ధమైన ప్రేమలో స్వేచ్ఛ ఇమిడియుందని పరిశుద్ధుడైన దేవుని ద్వారా సృష్టించబడిన పరిపూర్ణమైన మనుష్యులు, ఒక పరిపూర్ణమైన పరిసరాలు చూపించుచున్నట్లు ఏవిధంగా ఈ వాక్యాలు వివరిస్తున్నవి?**

మానవులు పాపములో పడిపోయిన తరువాత నైతిక విలువలు అంతకంతకు దిగజారినవి. దేవుడు వారిని గూర్చి చింతిస్తూ వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదని చూచెను (ఆది 6:5). వారి తలంపులు చెడ్డవైనపుడు వారి క్రియలు కూడా చెడ్డవిగానే ఉంటాయి. భూమి మీద దుర్మార్గము పెరిగిపోవుట వలన లోకమంతటిని ఒక జలప్రళయము ద్వారా నాశనము చేసెను. ఆవిధముగా చేయుట ద్వారా మానవ జాతికి తిరిగి ఆరంభించుకొనే మరొక అవకాశము ఇవ్వడమేకాకుండా అదొక రకమైన రెండవ సృష్టి వంటి దాయెను. అయితే తరువాత కూడా మానవులు దేవుని యెడల తిరుగుబాటు చేస్తూనే ఉన్నట్లు బాబెలు గోపురము యొక్క

వృత్తాంతము వివరించుచున్నది (ఆది 11:1-9).

గోపుర నిర్మాణము కొంత పూర్తయిన తరువాత అందులో నిర్మాణము చేసేవారు మరియు మరికొందరు ప్రవేశించి కాపురముంటూ విలువైన సామాగ్రితో అలంకరించి దానిని వారి ఇష్ట దేవతలకు ప్రతిష్టించారు. ప్రజలు వారు సాధించిన విజయమును బట్టి బంగారు, వెండి దేవతలను పూజిస్తూ భూమ్యాకాశములను పరిపాలించే దేవునిని వ్యతిరేకించారు". -ఎలెన్ జి వైట్, పితరులు ప్రవక్తలు, పుటలు 119. అంతట దేవుడు వారి భాషలను మార్చివేయుట ద్వారా గందరగోళ పరిస్థితుల మధ్య మానవ జాతి భూమి మీద చెదరిపోయారు.

**ఈ దినమంతా మీ ఆలోచనలను పరిగణలోనికి తీసుకోండి. మీ హృదయము యొక్క పరిస్థితిని గూర్చి ఆ తలంపులు ఏమి బోధిస్తున్నవి?**

మంగళవారం సెప్టెంబరు 28

## అబ్రాము పిలువబడెను

బాబెలు గోపురము యొద్ద మనుష్యులు చెదరగొట్టబడిన తరువాత అబ్రాము (తరువాత కాలములో అబ్రహాముగా మార్చబడెను) మొట్టమొదటగ ఆది 11లో వ్రాయబడిన వంశావళిలో కనిపిస్తాడు.

**ఆది 12:1-3 చదువుడి. అందులో దేవుడు అబ్రామును పిలుచుట కనిపిస్తుంది. నేడు వెనుకకు సిలువను చూస్తూ యేసు యొక్క మరణము, సువార్త వ్యాప్తి చెందుట వంటి విషయాల మధ్య ఆనాడు దేవుడు అబ్రామును పిలిచి చేసిన వాగ్దానమును గూర్చి మనకేమి అర్థమవుతుంది?**

----------------------------------------------

----------------------------------------------

అనేక శతాబ్దముల తరువాత గలతీయులు అనుసరించుచున్న భిన్న మత సంప్రదాయాల సమస్యను అపొస్తలుడైన పౌలు పరిష్కరించాలనుకునే సందర్భములో "లోకమంతటికి సువార్త" అనే ఉద్దేశముతో దేవుడు అబ్రహామును పిలిచెనని వారి దృష్టికి తీసుకొని వెళ్ళెను. "కాబట్టి విశ్వాస సంబంధులే అబ్రహాము కుమారులని మీరు తెలిసికొనుడి. దేవుడు విశ్వాసమూలముగా అన్యజనులందరును ఆశీర్వదింపబడుదురు అని అబ్రహామునకు సువార్తను ముందుగా ప్రకటించెను. కాబట్టి విశ్వాస సంబంధులే అబ్రహాముతో కూడా ఆశీర్వదింపబడుదురు (గలతీ 3:7-9).

ఆది 12లో మొదటగా అబ్రామును దేవుడు పిలిచిన విషయాలు వ్రాయబడెను. ఇక మిగిలిన ఆదికాండ వృత్తాంతమంతయు అబ్రహాము యొక్క వారసులకు సంబంధించిన కథనాలు ఒక్కొక్కటిగా వివరించబడెను. అందులో భాగముగా వారు పొందిన అపజయాలు ఒక్కొక్క కుటుంబము ఒకదాని తరువాత మరొకటి చిక్కులలో పడుట వంటి విషయాలున్నను వారికి చేసిన వాగ్దానము యొక్క నెరవేర్పు దిశగా ఒక కీలకమైన దశలో దేవుడు మోషేను పిలిచాడు.

**అపొ॥కా॥ 7:20-36 చదువుడి. దానిలో హతసాక్షియైన స్తెఫను మోషేను గూర్చి మరియు నిర్గమమును గూర్చి యిచ్చిన వివరణ కనిపిస్తుంది. ఇది అబ్రహామునకు దేవుడుగా ప్రథమముగా ఇచ్చిన వాగ్దానమునకు సరిపోతుంది.**

సత్యమును గూర్చిన జ్ఞానము లేకుండా అజ్ఞానము, తప్పులు చేయుట వంటి విషయాలతో ఈ లోకము నిమగ్నమైయుండగ దేవుడు అబ్రహాము యొక్క సంతానమును ఐగుప్తు నుండి రప్పించి వారిని తన ప్రజలుగా పిలుచుకున్నాడు. వారిలో ఆయనను గూర్చిన సత్యమునకు సంబంధించిన జ్ఞానము భద్రపర్చబడియుండుటయే గాక రక్షణ ప్రణాళికను ప్రపంచానికి చాటి చెప్పాలని ఆశించాడు.

**నేడు మనము సెవెంతు డే ఎడ్వంటిస్టు సభ్యులముగా మిగిలిన ప్రపంచముతో మన బాంధవ్యమును ఏ కారణంతో చూస్తున్నాము? మనకు పురాతన ఇశ్రాయేలుకు మధ్య ఉన్న పోలికేమి? వ్యక్తిగతముగా మన బాధ్యతేమిటి?**

**బుధవారం** **సెప్టెంబరు 29**

## సీనాయి నిబంధన

ఇశ్రాయేలీయుల నిర్గమము మరియు దానికి ముందు ఐగుప్తులో వారు నివసించిన ఇండ్ల ద్వారబంధపు నిలువు కమ్ముల మీదను పైకమ్మిమీదను చల్లినరక్తము మొదలుకొని, ఎర్ర సముద్రము యొద్ద ఎదురైన సంఘటనలు ఒక గొప్ప అనుభవముగా నిర్గమ కాండములో పేర్కొనడం జరిగింది. చనిపోయిన వారు కాకుండా బ్రతికియున్న వారిలో అది ఒక గొప్ప ముద్ర వేసింది. “నేను ఐగుప్తీయులకు ఏమి చేసితినో మిమ్మును గద్ద రెక్కల మీద మోసి నా యొద్దకు మిమ్మునెట్లు చేర్చుకొంటినో మీరు చూచితిరి” (నిర్గమ 19:4).

దేవుడు ఆశ్చర్యకరముగా ఒక దేశము నుండి మరొక దేశమును వెలుపలికి రప్పించి, వారిని రక్షించి స్థిరపర్చే కార్యమును ఎందుకు చేసెను? దేవుడు చేసిన కార్యమును మోషే వివరిస్తున్నాడు?

“మీదేవుడైన యెహోవా ఐగుప్తులో మీకన్నుల యెదుట చేసిన వాటన్నిటి చొప్పున ఏ దేవుడైనను శోధనలతోను, సూచకక్రియలతోను, మహత్కార్యములతోను, యుద్ధముతోను, బాహు బలముతోను, చాచిన చేతితోను, మహా భయంకర కార్యములతోను, ఎప్పుడైనను వచ్చి ఒక జనములో నుండి తన కొరకు ఒక జనమును తీసికొనయత్నము చేసెనా? ద్వితియోప 4:34.

**నిర్గమ 19:4-8 చదువుడి. ఐగుప్తు నుండి దేవుడు తన ప్రజలను ఎందుకు వెలుపలకు పిలిచాడు?**

-----------------------------------------------

-----------------------------------------------

దేవుడు అబ్రహాముతో చేసిన వాగ్దానము ప్రకారము అతని వారసులైన ఇస్సాకు యాకోబుల యొక్క సంతానమును పిలిచి వారితో ఒక నిబంధన చేసుకొనెను. ఆ నిబంధన ప్రకారము వారు ఆయనకు "మీరు సమస్త దేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. సమస్త భూమియు నాదే గదా" (నిర్గమ 19:5). ఈ బాంధవ్యము వారి మధ్య ఏర్పడిన నిబంధనకు కేంద్రమైనది.

"స్వకీయ సంపాద్యము" అనే ఈ భావము ప్రత్యేకతను చూపుతుంది. ఆ ప్రత్యేకత వారి యొక్క పరిశుద్ధతను బట్టి గాని, నీతిని బట్టిగాని రాలేదు. వారు దేవునిని అనుసరిస్తారు. ఆయనకు వారు యాజకుల రాజ్యముగా ఉంటారు. వారికి అనుగ్రహించబడిన ఆశ్చర్యకరమైన సత్యములను ప్రపంచమునకు చాటి చెప్పుదురనే సంకల్పముతో దేవుని కృపను బట్టి స్వకీయ సంపాద్యముగా పరిగణింపబడ్డారు.

దేవుడు తరువాత వారితో చేసుకున్న నిబంధనలో భాగముగా పది యాజ్ఞలనే ధర్మసూత్రములతో ఆ నిబంధనను ధృవపర్చుకున్నాడు. అందుచే క్రొత్తగా బలిపీఠమును నిర్మించి వారర్పించిన దహన బలుల రక్తమును ఆ బలి పీఠముపై ప్రోక్షించెను. అటు తరువాత మోషే "నిబంధన గ్రంథమును తీసుకొని దానిని చదివి ప్రజలకు వినిపించెను" (నిర్గమ 24:7). ప్రజలు మరొకసారి వారు చేసుకొనిన నిబంధనకు విధేయులైయుంటామని వాగ్దానము ప్రకటించారు.

**ధర్మశాస్త్రము ప్రకారము అందులో ఉన్న ప్రతి ఆజ్ఞను గూర్చి మోషే వారితో మాట్లాడిన తరువాత ఆ గ్రంథము మీదను, ప్రజలందరి మీదను ప్రోక్షించి "రక్తమును తీసుకొని, దేవుడు మీ కొరకు విధించిన నిబంధన రక్తమిదే" అని చెప్పెను (హెబ్రీ 9:19, 20). రక్తము దేనికి సూచించుచున్నది. నేడు మనకు కూడా అది ఎందుకు ప్రాముఖ్యము?**

**గురువారం** **సెప్టెంబరు 30**

## విశ్వాస ఘాతకులు/మత భ్రష్టత్వము శిక్ష

"అందుకు ప్రజలు – యెహోవా చెప్పినదంతయు చేసెదమని ఏకముగా ఉత్తరమిచ్చిరి" (నిర్గమ 19:8). నిర్గమ 24:3, నిర్గమ 24:7 కూడా చదువుడి. ఆ మాటలను వినిన ప్రతిసారి చేసెదము అని చెప్పేవారు. అందులో అనుమానం లేదు. కాని వారు ప్రతిసారి కూడా వారి మాటలకు చేతలకు ఏమి సంబంధము లేనట్లు ప్రవర్తించేవారని పవిత్ర చరిత్ర తెలియజేయుచున్నది. వారు ఏర్పరచుకొనబడిన జనాంగమైనను, చాలా స్వేచ్ఛగా దేవునితో ఒక నిబంధనలో ప్రవేశించిన జనమైయుండి, చివరికి వారు చేసిన నిబంధన వాగ్దానమును మీరిపోయారు.

**ఇశ్రాయేలుకు నిబంధనకు సంబంధించిన ప్రాముఖ్యమైన అంశము ఏమిటి? (నిర్గమ 19:4,5).**

ఇప్పటివలెనే ఆ దినములలో కూడా దేవునికి విధేయత చూపించుట ఆయన ఆజ్ఞలను గైకొనుట అనునది స్వేచ్ఛ నిర్ణయమే. (మత్త 7:24–27; యోహా 14:15; యాకో 2:20; రోమా 6:11, 12 చూడుడి). వారు వాగ్దానము చేసినట్లు నెరవేర్చలేకపోయేవారు.

ఇశ్రాయేలీయుల యొక్క తొలి దినాలలో కూడా సీనాయి పర్వతము యొద్ద కూడా విశ్వాసఘాతుకమునకు లేక మతభ్రష్టత్వమునకు పాల్పడ్డారు. (నిర్గమ 32:1–6) అవిశ్వాసమే వారి జీవితానికి నమూనాగా మారి పోయింది. అందుచేతనే వాగ్దాన భూమిలోనికి త్వరితముగా ప్రవేశించుటకు బదులు అరణ్యములో వారు 40 సం॥లు సంచరించారు.

**సంఖ్యా 14:28–35 చదువుడి. దేవుడు వారిని ఏమి చేయమని చెప్పాడో దానిని నమ్మి చేయుటకు ఒక జనాంగముగా తిరస్కరించుట వలన వారికిచ్చిన శిక్ష ఏమిటి?**

ఆ దినాలలో వలెనే నేడు కూడా అవిధేయత అనే లక్షణము తిరుగుబాటు చేయుట వలన కలిగేదికాదు గాని, దేవుడు చెప్పిన విషయాల మీద నమ్మకముంచకపోవుట వలన అవిధేయత అనే లక్షణము కలుగుతుంది. దేవుడు చెప్పినట్లు "నేను ఐగుప్తులోను, అరణ్యములోను చేసిన సూచక క్రియలును, నా మహిమ చూచిన ఈ మనుష్యులందరు పదిసార్లు నా మాట వినక నన్ను పరిశోధించిరి" (సంఖ్యా 14:22) అని వారు చేసిన ఘోరమైన పాపము విషయమై ఆయన మాట్లాడుచున్నాడు. దేవుడు చేసిన అద్భుత కార్యములను చూచిన తరువాత కూడా వారు దేవుని యెడల విధేయత కలిగి ప్రవర్తించుటకు నిరాకరించారు (సంఖ్యా 13,14).

**దేవుడు మనకు చెప్పిన మాటలయందు నమ్మకముంచకపోవుట వలననే అవిధేయత మన ప్రవర్తనలో కనిపిస్తున్నదని పై ఉదాహరణను బట్టి గ్రహించగలము. ఇది ఎంతవరకు నిజము మరియు మనము దేవునిని నమ్ముట ఏవిధముగా నేర్చుకొనగలము?**

**శుక్రవారం** **అక్టోబరు 1**

## అదనపు అధ్యయనము

"మహా గొప్ప పోరాటము" అనే అంశము మీద లోతుగా అధ్యయనము చేయుటకు ఒక సెవెంతు డే ఎడ్వంటిస్టు రచయిత జాన్‌పెక్ హమ్ "థియోడిసి ఆఫ్‌లవ్" కాస్మిక్ కాన్ఫ్లిక్ట్ & ద ప్రోబ్లమ్ ఆఫ్ ఈవిల్, గ్రాండ్ రాపిడ్స్ ఎమ్ ఇ బేకర్ ఎకడమిక్ 2018) అనే పుస్తకాన్ని చదవండి. ఈ పుస్తకమును ఎడ్వంటిస్టు సభ్యులు కాని వేరొక సంస్థ దీనిని ప్రచారము చేసిందంటే దానిలో ఉన్న బైబిలు సంబంధమైన జ్ఞానము మరియు అంశమునకు సంబంధించిన బైబిలు వాక్యములు ఎంత ప్రభావితము చేసాయో మనము చూడవచ్చును.

“ఈ విశ్వములో సంభవించుచున్న పోరాటమునకు దేవుని నిజమైన ప్రేమ ఒక ప్రధానకారణమని నేను నమ్ముచున్నాను. నిబంధన ద్వారా దేవుడు చూపించిన ప్రేమ వలన పాపము చోటు చేసుకొనుటకు అనుమతి లభించినట్లవుతుంది. జాన్ సి పెక్కం థియోడిసి ఆఫ్ లవ్ పుట 4.

“మోషే మరియు అహరోను, కాలేబు మరియు యెహోషువాలకు 40 సం॥లు అరణ్యములో సంచారము చేసిన తరువాతనే వాగ్దాన భూమిలోనికి ప్రవేశిస్తారని దేవుడు తెలియజేసిన తన నిర్ణయము ద్వారా వారు ఎంతగానో వ్యధకు గురయ్యారు. దేవుని మీద తిరుగుబాటు చేసినవారు. వారు తిరిగి ఐగుప్తునకు వెళ్ళిపోతామని బిగ్గరగా ఏడ్చుట చూస్తున్నాము. దేవుడిచ్చిన వాగ్దానములకు వారి తిరుగుబాటు ద్వారా పోగొట్టుకున్నందుకు వారి దుఃఖమునకు కారణమైంది. వారి అవిశ్వాస క్రియలను వారి ముందుంచబడినప్పుడు ఇప్పుడు ఏడ్చినట్లు అప్పుడు ఏడ్చియుంటే అది దీవెనకరముగా మారేది. ఈ దుఃఖము వారు మారు మనస్సు పొందుట వలన కలిగినది కాదు. – ఎలెన్ జి వైట్, పితరులు మరియు ప్రవక్తలు పుట 392.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. స్వేచ్ఛ చిత్తము మరియు ప్రేమను గురించి చర్చించుడి. ప్రేమను ఎందుచేత ఉచితముగా ఇవ్వవలసియున్నది? ఈ లోకములో ఎదుర్కొనుచున్న బాధలను పోల్చుకుంటే దేవుడనుగ్రహించే ప్రేమ అంత గొప్పదేమీ కాదు అని వాదించే వారున్నారు. అటువంటి వారికి నీవు ఏవిధంగా జవాబిస్తావు?

2. బైబిలంతటికి “విధేయత” ఒక ప్రధాన అంశమైనపుడు చట్టబద్దత అంటే ఏమిటి? దేవుని మాటలు మరియు ఆజ్ఞలు చట్టబద్దత పరిమితిలోకి రావని ఎట్లు అర్థము చేసుకొనగలము?

3. పురాతన ఇశ్రాయేలుకు మరియు సెవెంతు డె ఎడ్వెంటిస్టు సంఘమునకు మధ్య ఉన్న సారూప్యము లేమిటి? వాటిని గూర్చి మనము ఎందుకు ఆలోచించవలసియున్నది? మంగళవారం పాఠాన్ని చూడండి.

❖❖❖